నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 30 అక్టోబరు 2024 పేజీలు 8

## శ్రీశైలంలో సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రమణ

**శ్రీశైలం, మేజర్ న్యూస్ :** సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్ వీ రమణ మంగళవారం శ్రీశైలం లో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శనం చేసుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. దర్శనం, పూజల అనంతరం వేద పండితులు ఆయనను ఆశీర్వదించారు. ఆలయ అధికారులు జ్ఞాపికను అందించారు.



### నిండా మునిగిన

# బాణా సంచా వ్యాపారులు



ఆర్డీవో కార్యాలయం వద్ద మంగళవారం రాత్రి

- ఒక్కొక్క దుకాణానికి రూ.42 వేలు వసూలు
- ఆర్డీవో కార్యాలయం వద్ద ఉద్రిక్తత..
- పర్యవేక్షకుల పై యజమానుల అసంతృప్తి..



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మైదానంలో ఇంకా కొనసాగుతున్న ఏర్పాట్లు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ప్రతి ఏటా దీపావళి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసే బాణా సంచా దుకాణాల ఏర్పాటు వివాదాస్పదంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వంలోనైనా మంచి జరుగుతుందని ఆశించిన యజమానులకు నిరాశే మిగిలింది. దుకాణాల ఏర్పాటు అనుమతి కోసం ఆర్డీవో కార్యాలయం వద్ద యజమానులు జాగరణ చేయాల్సి వచ్చింది. దుకాణాల అనుమతులను అన్ని చూసుకుంటానన్న పర్యవేక్షకులు చేతులు ఎత్తేశారు. దుకాణాల డిప్ ఎత్తేందుకు అనుమతులు లేకపోవడంతో అధికారులు నిరాకరించారు. పర్యవేక్షకుల పోటీ నేపథ్యంలో ఒకరి మధ్యవర్తిత్వంలో అనుమతుల కోసం వసూలు అమౌంట్‌ను రూ. 38 వేలకు మిగతా 2లో

**ఆదోని,మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత పత్తి రైతుల ఆందోళనకు గురవుతున్నారు. ఆరుగాలాలు కష్టపడి సాగుచేసిన తెల్ల బంగారానికి మద్దతు ధర రాకపోవడంతో చిటికెల పడుతున్నారు. అమాంతంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ధరలు పడిపోవడంతో రైతులు నిరుస్తాయించారు. ఆదోని రెవిన్యూ డివిజన్ పరిధిలో దాదాపు రైతులు పత్తి సాగుకు ఆసక్తి కనపరుస్తారు.సాగు చేసిన పత్తికి మద్దతు మిగతా 2లో

- గిట్టుబాటు ధర లేక రైతుల ఆవేదన..
- సిసిఐ పత్తి కొనుగోళ్లు ప్రారంభం
- రైతు సేవా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలి
- మార్కెట్ యార్డ్ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి




పూజలు చేస్తున్న మార్కెట్ యార్డ్ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి

### పత్తి రైతుల

# ఆందోళన..



## నగర ప్రజలందరూ ఆనందంగా దీపావళి జరుపుకోవాలి

- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** కుల, మతాలకు అతీతంగా కర్నూలు నగర ప్రజలందరూ సుఖసంతోషాలతో దీపావళి పర్వదినాన్ని జరుపుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. నగరంలోని ఎస్టీ బీసీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన క్రాకర్స్ షాపులను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ గతంలో అవినీతి నాయకుల వల్ల క్రాకర్స్ షాపులకు రూ.30వేలు ఆదాయం వస్తే లంచాలకే చెల్లించాల్సి వచ్చేదన్నారు. షాపుల నిర్వహకులు మంత్రి టీజీ. మిగతా 2లో




క్రాకర్స్ షాపులను ప్రారంభిస్తున్న దృశ్యం

## శ్రీశైలంలో చిరుత పులి సంచారం

- భయాందోళన వ్యక్తం చేస్తున్న భక్తులు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలంలో మరోసారి చిరుత పులి సంచరించింది.ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల తడి పొడి చెత్త సేకరణ చేసే ప్రహరీ గోడపై చిరుత పులి సంచరించడం స్థానికంగా కలకలం రేపింది.ప్రహరీ గోడపై కూర్చుని ఉన్న చిరుతపులి చూసి మిగతా 2లో



### కౌన్సిల్ సమావేశంలో

### పాలకొమ్ము చెట్టు పై

## వాగ్వివాదం

6లో

### శాంతి భద్రతల పరిరక్షణే

## ధ్యేయంగా పని చేయాలి

- బాధితులకు సత్వర న్యాయం చేయాలి
- సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి
- నేర సమీక్ష సమావేశంలో డిఐజి.డా.కోయ ప్రవీణ్


2లో




నేర సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిఐజి డా. కోయ ప్రవీణ్

# పత్తి రైతుల ఆందోళన..

(మొదటి పేజి తరువాయి)



సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు.

ధర రాకపోవడంతో రైతన్నలు కంట కన్నీరు పెట్టుకున్నారు. 7,700 రూపాయలు ఉన్న ధర ఏకంగా 7వేల రూపాయలకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందారు. దీనికి తోడు దళారులు కాస్త వారి పాలుట యముళ్ళుగా మారారు. సాగు చేసి తెచ్చిన పత్తికి తేమశాతం, నాణ్యత లేదంటూ అమాంతంగా ధరలను కుదించేందుకు దళారులు సిద్ధమయ్యారు. మంగళవారం ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కనిష్టంగా 6వేలు గరిష్టంగా 7300 ధర పలికింది. పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల కోరారు.

**సిసిఐ పత్తి కొనుగోళ్లు ప్రారంభం :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) ఆదోనిలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డ్ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, సీసీఐ కేంద్రం ఇన్చార్జి గౌతమ్ ప్రారంభించారు. నాగేంద్ర జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పరిశ్రమలో ముందుగా రైతులతో కలిసి పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే పత్తి ధర తక్కువగా వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం వెంటనే అప్రమత్తమై సిసిఐ రంగంలోకి దించింది అన్నారు. సిసిఐ రైతుల నుంచి పత్తి మద్దతు ధర క్వింటాలు రూ.7521 కు కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలలో సీసీఐకి పత్తి దిగుబడిని విక్రయించుకునేందుకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. తమ పత్తి దిగుబడికి తేమ 8% నుండి 12% మించకూడదని సూచించారు. ఇప్పటికే నాగేంద్ర జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పరిశ్రమ, ఎన్ డి బి ఎల్ ,జయంత్ కాటన్స్ ,ధార శ్రీ, చెన్నకేశవ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పరిశ్రమలలో కొనుగోలుకు గుర్తించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పత్తి రైతులను ఆదుకుంటామని తెలిపారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పరిశ్రమ యజమాని లక్ష్మణ రావు, అనిల్, సహాయ కార్యదర్శి శాంత కుమార్, సూపర్వైజర్లు మోహన్ రెడ్డి ,నరేష్, జ్ఞానప్ప నాగరాజు పాల్గొన్నారు.

## నగర ప్రజలందరూ ఆనందంగా దీపావళి జరుపుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

భరత్‌ను కలిసి తమ బాధలు చెప్పుకోవడంతో వారికి ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తానికే షాపులు పెట్టుకునే విధంగా మంత్రి ఏర్పాట్లు చేశాని తెలిపారు. దీంతో నిర్వహకులకు లాభాలు వచ్చాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు కూడా తాము ఓటు వేసేటప్పుడు కుల, మతాలను చూడకుండా నీతి, నిజాయితీగా అభివృద్ధి చేసే వారిని, అవినీతిని అరికట్టేవారినే భవిష్యత్తులో కూడా ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సూర్యప్రకాష్, క్రాకర్స్ షాప్స్ అసోసియేషన్ నాయకులు సందీప్, క్రిష్ణ, లవకుమార్ పాల్గొన్నారు.

# శ్రీశైలంలో చిరుత పులి సంచారం

(మొదటి పేజి తరువాయి)

అటుగా వెళ్తున్న స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అక్కడే ఉన్న కొందరు స్థానికులు చిరుతపులి ప్రహరీ గోడ పై కూర్చొని ఉన్న దృశ్యాలను వారి సెల్ ఫోన్ లో వీడియో చిత్రీకరించారు. చిరుతపులి పలుమార్లు తరచూ క్షేత్రం పరిసర ప్రాంతాల్లోనే ఎక్కడో ఒకచోట చిరుత పులి సంచారాన్ని తాము చూసామంటూ స్థానికులు చెబుతున్నారు. అయితే ఈవిషయంపై అటవీశాఖ అధికారులు,దేవస్థానం అధికారులు చిరుపులి తిరుగుతున్న ప్రదేశాల్లో రాత్రి సమయాల్లో స్థానికులు,భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తున్నారు. మరోపక్క అటవీ ప్రాంతం దగ్గరలోనే ఉండడంతో చిరుత పులులు పలుమార్లు సంచరించడం పరిపాటిగా మారింది. ఈ మధ్యకాలంలో శ్రీశైల మండల పరిధిలో చిరుతపులుల సంచారం అటు స్థానికులను ఇటు భక్తులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తుంది. అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి ఏదైనా ప్రమాదం జరగకముందే తగు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## పనిభారంతో అవస్థలు పడుతున్న అంగన్‌వాడీ టీచర్లు



**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** రోజుకో యాప్‌లతో తాము చేయాల్సిన విధులతో సతమతం అవుతూ, పనిభారంతో తీవ్ర అవస్థలు పడుతున్న అంగన్‌వాడి టీచర్లను కాపాడాలని ఏపి అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ అనుబంద రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత అన్నారు. మంగళవారం వెల్దుర్తి ఐసిడిఎస్ కార్యాలయం నందు సిడిపిఓకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నవంబర్ నెల 1వ తేది నుండి 7 నెలల వయస్సు నుండి 3 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు ఈకేవైసి ద్వారా స్టాకు ఫోటోలు తీయాలంటూ ఆదేశాలు జారీ చేయడం దారుణమన్నారు. ఒక్కొక్క అంగన్‌వాడి కేంద్రానికి 30 నుండి 100 మంది పిల్లలు ఉంటారని, వారందరికీ ఈకేవైసి చేసేందుకు పిల్లలు సహకరించ లేరని, ప్రభుత్వం పనులు చేప్పే సమయంలో వాటిపై సాధ్య, అసాధ్యాలను గమనించుకొని పనులు అప్పగించాలే తప్పా ఇలాంటి చర్యలకు పాల్పడటం దారుణమన్నారు. ఇప్పటికే రోజుకో యాప్‌లతో పనిభారం పెరుగుతూ కాస్త సమయం వృధా అవుతుందన్నారు. అలాగే ప్రభుత్వం విడుదల చేసే అరకొర నిధులతో, ప్రస్తుతం పెరుగుతున్న సరుకుల ధరలతో ఏవిధంగా పిల్లలకు వడ్డించాలన్నారు. నెలనెల స్టాకును సక్రమంగా, నాణ్యతతో సరఫరా చేయాలని, తక్షణమే అంగన్‌వాడి టీచర్లకు, హెల్పర్లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యురాలు శిరీష, కామేశ్వరి, విజయకుమారిలు పాల్గొన్నారు.

# నిండా మునిగిన బాణా సంచా వ్యాపారులు

(మొదటి పేజి తరువాయి)

అంగీకరించిన పర్యవేక్షకులు చివరి నిముషంలో ఒక్కొక్కరి నుంచి రూ. 4 వేలు అదనంగా వసూలు చేశారు. మంగళవారం రాత్రి ఆర్డీవో కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పర్యవేక్షకులపై దుకాణాల యజమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పర్యవేక్షకులను నమ్ముకొని నిండా మునిగిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు కేవలం ఆర్డీవో, అగ్ని మాపక శాఖ, సేల్ ట్యాక్స్ అనుమతులు మాత్రమే తీసుకున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. కళాశాల గ్రౌండ్‌కు ఇప్పటి వరకు ఏమి చెల్లించనట్లు తెలుస్తోంది. నంద్యాల మున్సిపాలిటిలో పట్టణ ప్రణాళికా విభాగంతోపాటు పారిశుద్య విభాగానికి ఏమి చెల్లించనట్లు అధికారుల ద్వారా సమాచారం అందుతుంది. మొత్తంగా 78 దుకాణాల ఏర్పాటుకు ఏర్పాట్లు జరిగాయి. అగ్నిమాపక శాఖ 61 దుకాణాలకు , ఆర్డీవో కార్యాలయం 68 దుకాణాలకు మాత్రమే అనుమతులను ఇచ్చినట్లు తెలుస్తోంది. దుకాణాల ఏర్పాట్ల సంఖ్యపై ఎన్నో బేతాళ ప్రశ్నలు ఉన్నాయి. అధికార యంత్రాంగంపై రాజకీయ ఒత్తిళ్ళ నేపథ్యంలో దుకాణాలకు డిప్‌ను ఎత్తారు. అధికార ప్రతిపక్షాలకు ఉచితం క్రింద కొన్ని షాప్‌లను ఏర్పాటు జరుగుతున్నట్లు వ్యాపారులే బహిరంగంగా చెబుతున్నారు. గత కొన్ని ఏళ్ళ నుంచి సదరు పర్యవేక్షకుడే ఆ బాధ్యతలను నిర్వహిస్తూ వస్తున్నారు. గతంలో మాదిరిగానే ఈ ఏడాది చివరి నిముషం వరకు అధికార యంత్రాంగం నుంచి అనుమతులను తీసుకోవడంలో పర్యవేక్షకులు విఫలమయ్యారని దుకాణాల యజమానులు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా తమ వ్యాపారాలను సజావుగా చేసుకునేందుకు అవకాశం ఉంటుందని భావించిన దుకాణాల యజమానులకు తీవ్ర నిరాశే మిగిలింది. దీపావళి పండుగ సందర్భంగా బాణా సంచాలను అమ్ముకునేందుకు కేవలం 2 రోజులు మాత్రమే మిగిలింది. దుకాణ యజమానులతో రెండు సార్లు సమావేశం ఏర్పాటు చేసినా పర్యవేక్షకులు బాణా సంచాలను అమ్ముకునేందుకు మూడు రోజులు అవకాశం కల్పిస్తామని మాట ఇచ్చిన విషయాన్ని యజమానులు గుర్తు చేస్తున్నారు. ముందుగా నిర్ణయించిన అమౌంట్‌కు చివరి నిముషంలో అదనంగా రూ. 4 వేలు వసూలు చేయడంపై యజమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యవేక్షణ విషయంలో దుకాణాల యజమానుల మధ్య కుదిరిన సయోధ్య పూర్తిగా విఫలమైంది. ఇదంతా దుకాణాల అనుమతి విషయానికి వస్తే దుకాణాలను ఏర్పాటు విషయంలో తమ అనుయాయులకు కీలక దుకాణాలను అప్పగించే ప్రక్రియను వ్యూహాత్మకంగా అమలు చేసేందుకు రంగం సిద్ధమైంది. వినియోగదారులు గ్రౌండ్‌లోకి ప్రవేశించే చోట మొదటిగా గుర్తించే దుకాణాలను రాజకీయాలతో ముడిపడిన వారికి ఉచితంగా అందజేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేయాలి


నంద్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు ప్రశంస పత్రం అందజేస్తున్న డిఐజి, ఎస్పీ

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నేర నివారణ, శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేయాలని కర్నూలు రేంజ్ డిఐజి డా. కోయ ప్రవీణ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులతో ఆయన నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. డిఐజి కోయ ప్రవీణ్ జిల్లా పోలీసు కార్యాలయం వద్దకు రాగానే ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబులు ఆయనకు పూల మొక్కలతో స్వాగతం పలికారు. జిల్లా సాయుధ బలగాల నుంచి డిఐజి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్‌లో జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్ల డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో డిఐజి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సబ్ డివిజన్‌లలో దీర్ఘకాళికంగా పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి సమీక్షించారు. సబ్ డివిజన్ల వారిగా పోలీసుస్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ ఫైల్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఫ్యాక్షన్ చరిత్ర కలిగిన గ్రామాల్లో, పట్టణాల్లో నిఘాల పెంచాలన్నారు. అవసరమయితే ముందస్తుగా బైండోవర్ చేయాలని ఆదేశించారు. రాబరి, డేకాయిటి లాంటి కేసుల దర్యాప్తులు పకడ్బందిగా ఉండి సాక్ష్యాధారాలతో నిరూపించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలపై జరిగే నేరాలు, ప్రాపర్టి, చీటింగ్ కేసుల్లో ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. సైబర్ నేరాలు అధికమవుతున్న క్రమంలో పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన కూడళ్ళలో ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకోవాలన్నారు. నాటు సారా, అక్రమ మద్యంపై ఉక్కు పాదం మోపాలని అధికారులను డిఐజి ఆదేశించారు. నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ డిఐజి డా. కోయ ప్రవీణ్ ఆదే శాలతో శాంతి భద్ర తల పరిరక్షణకు, నేరాల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. విధి నిర్వ హణలో అలసత్వం వహించకుండా అప్రమత్తంగా ఉండి విధులు నిర్వ హించాలని అధికారులను ఆదేశించారు. అప్పగించిన విధులలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి ప్రతిభా పురస్కారాలు అందించారు. నంద్యా ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లిఖార్జున గుప్తా, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ సురేష్ కుమార్, శ్రీశైలం వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు, డోన్ టౌన్ ఇన్‌స్పె క్టర్ ఇంతియాజ్ బాష, ఎఆర్ ఇన్‌స్పెక్టర్ మంజునాథ్, ఫ్రింగర్ ప్రింట్ ఎస్సై భరత్, ఆర్ఎస్ఐ దాదా పీరా, ఎఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, సిసిఎస్ హెడ్‌కానిస్టేబుల్ ఇబ్రహీం, జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్లకు చెందిన కానిస్టేబుల్స్ వెంకటేష్, శాంతిరెడ్డి, మల్లిఖార్జున, సురేష్ , హరి, జిలాని, చిన్న చెన్నయ్య, పరశురాముడులకు కర్నూలు రేంజ్ డిఐజి డా. కొయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు ప్రశంస పత్రాలు అందజేశారు. నేర సమీక్ష సమావేశంలో ఎఎస్పీ యుగంధర్ బాబు, డిఎస్పీలు రామాంజి నాయక్, శ్రీనివాసులు, రవికుమార్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి చదరంగ పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా క్రీడాకారులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** కర్నూల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చదరంగం పోటీల్లో 19 సంవత్సరాల బాలుర విభాగంలో ఆళ్లగడ్డ కు చెందిన మామిళ్ళ యుగంధర్ నాలుగవ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అదే విధంగా బాపట్ల లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి చదరంగ పోటీలలో 17 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో నంద్యాల పట్టణానికి చెందిన హర్షవర్ధనాచారి మూడవ స్థానం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవికృష్ణ,రామసుబ్బారెడ్డి అభినందించి జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరచాలని శుభాకాంక్షలు తెలిపారు.



# మంత్రి బి.సిని మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల ఆర్డీవో

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని మంగళవారంనాడు నంద్యాల రెవెన్యూ డివిజన్ ఆర్డీవో చల్లా విశ్వనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నంద్యాల నూతన ఆర్డీవోగా చల్లా విశ్వనాథ్ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ నేపథ్యంలో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రజలు రైతులకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని నంద్యాల ఆర్డీవోకు సూచించారు.



# రైతులకు సమాచార హక్కు చట్టంతో ఉపయోగాలెన్నో

★ వ్యవసాయ కార్యాలయంలో చట్టంపై అవగాహన

**నందవరం, మేజర్‌న్యూస్ :** సమాచార హక్కు చట్టం (2005) అనేది సమాజానికి చాల ముఖ్యమని ఈ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలంటూ మండల వ్యవసాయశాఖ అధికారి స్రవంతి పేర్కోన్నారు. మంగళవారం మండల కేంద్రం నందవరం వ్కయవసాయశాక కార్యాలయంనందు రైతులకు 2005 సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించిన ఓక ఆయుధం ఈ చట్టం అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏదైనా సమాచారం అవసరం అయితే అధికారుల నుండి వాటి వివరాలు పొందేవిదంగా ఈ చట్టాన్ని ఉపయోగించుకోవాలన్నారు. మీరు కోరిన సమాచారాన్ని సంబందిత అధికారులు నిర్ణిత గడువు దినాలలో మీకు వారి దగ్గర ఉండే సమాచారాన్ని మీకు లిఖిత పూర్వకంగా అందించడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఈ చట్టాన్ని



సమాచారం హక్కుచట్టంపై అవగాహన కల్పిస్తున్న అధికారిణి స్రవంతి

ఉపయోగించుకుని మీకు కావాల్సిన సమాచారాన్ని రాబట్టి వ్యవసాయ అవసరాలకు వాటితో ప్రయోజన పొందడం సులుబతరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓ సురేంద్రగౌడు, రైతులు పాల్గొన్నారు.

# రాయితీపై శనగ, మినుము విత్తనాలు




పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ విష్ణువర్ధన్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మినుము, శనగ పంటలను సాగు చేయాలనుకునే రైతులు రాయితీ ద్వారా అందించే విత్తనాలను పొందాలని మండల వ్యవసాయాధికారి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇందిరేశ్వరం, పిన్నాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయాధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా వరి, మినుము పంటలను ప్రకృతి వ్యవసాయపద్ధతిలో సాగుచేస్తే లాభసాటిగా ఉంటుందని వివరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం పంటలకు రసాయనాలను అధికంగా వినియోగించి సాగుచేస్తున్నారని, దీని వల్ల పంట దిగుబడి తగ్గడమే కాక నాణ్యత, భూసారం తగ్గుతుందని అన్నారు. ప్రస్తుతం మినుము, శనగ పంటలను సాగు చేయాలనుకునే రైతులకు రాయితీపై విత్తనాలు సిద్దంగా ఉన్నాయని అన్నారు. మినుమి విబిఎన్-8 రకం చిరుసంచులను 100శాతం రాయితీతో, పప్పు శనగ విత్తనాలను 25శాతం రాయితీపై ఇవ్వడం జరుగుతుందన్నారు. కావాల్సిన రైతులు తగిన జీరాక్స్ కాపీలతో ఆయా గ్రామాల్లోని ఆర్‌బికెలలో పొందవచ్చని తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ అధికారి, ఆర్‌ఎస్‌కె సిబ్బంది, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన యువకుడి కోసం

## పోలీసుల గాలింపు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది మండలంలో గాజులపల్లి గ్రామ సమీపంలో శిరువెళ్ల మండలం మహదేవపురం గ్రామానికి చెందిన సుధాకర్ (25 )అనే యువకుడు గల్లంతు కాగా ఆచూకి కోసం వెతుకుతున్నట్లు మహానంది ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల మేరకు సుధాకర్ తన స్నేహితులతో కలిసి బసవాపురం గ్రామ సమీపంలో తెలుగు గంగ కాలువ వద్ద పుట్టినరోజు వేడుకలు ఆదివారం నిర్వహించుకున్నాడని ప్రమాదవ శాత్తు తెలుగుగంగ కాలువలో యువకుడు గల్లంతైనట్లు తల్లి సుజానమ్మ పిర్యాదు చేశారన్నారు. ఆచూకి కోసం పరిశీలిస్తున్నామని అన్నారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

**పాములపాడు మేజర్‌న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని వాడాల గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతుండగా పట్టుకొని మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు ఎస్సై సురేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు వాడాల గ్రామంలో బాలప్ప గారి రామకృష్ణుడు అనే వ్యక్తి అతని ఇంటి వద్ద మద్యం అక్రమంగా అమ్ముతుండగా అతని పట్టుకొని అరెస్టు చేసి అతని దగ్గర నుండి 21 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశామని చెప్పారు ఎస్ఐ వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని మీ వేముల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని టి దివ్యశ్రీ విజయవాడలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అండర్ 14 సైక్లింగ్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికైనందుకు విద్యార్థిని వ్యాయామ ఉపాధ్యాయుడు శేఖర్ ని అభినందించారు.



# మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్:** కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామానికి చెందిన బెల్లాల వెంకట కొండయ్య భార్య సుగుమంచి వెంకటేశ్వరమ్మ ఫిర్యాదు మేరకు 200/2024 మిస్సింగ్ కేసుగా నమోదు చేయం జరిగింది. సదరు కేసు విచారణ నిమిత్తం తిరుగుతుండగా జి.ఎన్ఎస్ఎస్ కెనాల్ నీటి ప్రవాహంలో 26.10.2024వ తేదీన బెల్లాల వెంకట కొండయ్య మృతదేహం తలకు బలమైన గాయాలు కలిగి కనిపించింది. మిస్సింగ్ కేసు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి కొలిమిగుండ్ల సి.ఐ రమేష్ బాబు విచారణ చేస్తుండగా ఆర్.ఎం.పి డాక్టర్ బెల్లాల వెంకట కొండయ్య 25.10.2024 మధ్యాహ్నం బెలుం శింగవరం గ్రామానికి ధనపాటి శ్రీనాథ రెడ్డి ఫోన్ చేసి తన తండ్రికి ఆరోగ్యం బాగలేదు అని చెప్పితే బెలుం శింగవరం గ్రామానికి వెళ్లినాడు అని తెలిసింది. బెలుం శింగవరం గ్రామానికి చెందిన ధనపాటి శ్రీనాథ రెడ్డి అదుపులోకి విచారించగా ఆర్.ఎం.పి డాక్టర్ బెల్లాల వెంకట కొండయ్య మెడలో ఉన్న బంగారు గొలుసు మరియు చేతికి ఉన్న 2 ఉంగరాలు కొట్టేయాలన్న ఉద్దేశ్యంతో నేను మరియు నా తండ్రి ఆనంద రెడ్డి మరియు మా అమ్మ మహేశ్వరమ్మలము ముగ్గురము కలిసి



నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్న పోలీసులు

ఆర్.ఎం.పి డాక్టర్ బెల్లాల వెంకట కొండయ్యను చంపి వెంకట కొండయ్య మెడలో ఉన్న బంగారు గొలుసు మరియు చేతికి ఉన్న ఉంగరాలు తీసుకొని అతను వేసుకొని వచ్చిన మోటారు సైకిల్ మరియు మొబైల్ ఫోన్‌ను జి.ఎన్.ఎస్.ఎస్‌లో కెనాల్‌లో పడేశామని తెలిపారు. దొంగిలించిన బంగారు గొలుసు, చేతికి ఉన్న 1 బంగారు ఉంగరము మరియు 1 విత్తడి ఉంగరము స్వాధీనం చేసుకొని అక్కడే ఉన్న శ్రీనాథ రెడ్డి తల్లిదండ్రులను కూడా ఈ రోజు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది.

# క్రైమ్ స్పాట్

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** కన్న కూతురు ఉన్నత ఉద్యోగంలో చూడాలని ఆయన కోరిక అందుకని కర్నూలులో స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ పరీక్ష రాయించేందుకు వస్తుండగా లింగందిన్నె క్రాష్ రోడ్డు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కుమ్మరి హేమాంద్రి (38) మృతి చెందినట్లు సీఐ గంగాధర్ తెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు అనంతపురం జిల్లా వజ్రకర లవూరు మండలం కొనకండ్ల గ్రామానికి చెందిన కుమ్మరి హేమాంద్రి తన కూతురు త్రివేణిని ఉన్నత ఉద్యోగంలో చూడాలని ఆయన కుఎంతో ఆశ కష్టపడి చదివించాడు. అందుకు అనుగుణంగానే కూతురు త్రివేణి కూడా కష్టపడి చదివేది. అయితే స్టాఫ్ సెలక్షన్ కమీషన్ పరీక్ష ను రాయించేందుకు గాను సోమవారం కొనకండ్ల నుంచి కర్నూలు కు భయలు దేరారు. పత్తికొండలో హేమాంద్రి స్నేహితుడు ఉండటంతో అక్కడ రాత్రి పత్తికొండలో ఉండి మంగళవారం ఉదయం తన స్నేహితుడిని కారు (ఏపీ21 సీఈ8551) తీసుకొని హేమాం ద్రి తన కూతురు, కుమరుడితో కర్నూలుకు భయలు దేరారు. మార్గమధ్యంన లింగందిన్నె క్రాషెడ్డు దగ్గరకు రాగానే అక్కడ పక్కవైపు నుంచి అతి వేగంగా ఏలాంటి సిగ్నల్స్ ఇవ్వక డా లారీ(టీఎస్ 12 ఈక్యూ 9558) వేగంగా వచ్చి రోడ్డు పై వెలుతున్న కారును వెనుక వైపు నుంచి ఢీ కొట్టింది. అందులో ఉన్న హేమాంద్రి తలకు బుజంకు తీ వ్రగాయాలయ్యాయి. తీవ్రరక్తస్రావం జరిగింది. దీంతో చికిత్స నిమిత్తం కర్నూలు లోని జీజీహెచ్ ఆసుపత్రికి తరలించాగా అక్కడ చికిత్స పొందుతూ హేమాంద్రి మృతి చెందాడు. అలాగే పరీక్షలకు హజరయ్యే త్రివేణి, కుమారునికి, కారుడ్రైవర్కు గాయాలయ్యాయి. వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కూతురు ఉన్నతిని చూడకుండానే రోడ్డు ప్రమాదం లో మృతి చెందడంతో ఆ కుటుంబసభ్యుల రోదనలు చూపరులను కలసివేశాయి. ముతుని భార్య జయలకి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నటు పోలీసులు తెలిపారు.




ప్రమాదంలో నుజ్జునుజ్జుఅయిన కారు

## వైసీపీ నాయకుల మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే



మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి

**హాలహర్వి, మేజర్‌న్యూస్:** హాలహర్వి మండలంలోని నిట్రవట్టి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గూళ్యం పెద్ద మారెన్న, కురువ చిన్న మల్లికార్జున లు ఆకాలంగా మృతి చెందడంతో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి నిట్రవట్టి గ్రామానికి చేరుకొని వారికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అలాగే వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పార్టీకోసం ఎంతగానో కృషి చేసిన ఇలాంటి నాయకులు అనతికాలమలూ మృతి చెందడం భాదాకరమని అన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో సోమవారం అర్థరాత్రి వేర్వేరు కారణాలతో ఇద్దరు యువకులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. సలీం నగర్‌కు చెందిన ఫారూక్ (33) అనే యువకుడు ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆర్థిక సమస్యలతో సోమవారం అర్థరాత్రి నంద్యాల రైల్వే స్టేషన్‌లో రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైలు ప్లాట్‌ఫాం మీదకు రాగానే పట్టాలపై దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శరీరం రెండుగా విడిపోయింది. సుమారు పది నిముషాలు మృత్యువుతో పోరాడి ప్రాణాలు వదిలాడు. అలాగే నడిగడ్డకు చెందిన అన్వర్ (35) తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం రాత్రి ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా మరొక గదిలోకి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యుత్ భవన్‌లో విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని విద్యుత్ భవనంలో మంగళవారం విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్-2024 కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులతో పర్యవేక్షక ఇంజనీర్ ఉమాపతి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు అవినీతికి దూరంగా ఉండాలన్నారు. తమ పనిని తమను నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓబులేసు, కర్నూలు టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషాద్రి, ఉద్యోగులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

సూర్య



# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తాం

## – కౌన్సిల్‌లో 12 అంశాలకు ఆమోదం

ఆత్మకూరు, మేజర్‌న్యూస్: ఆత్మకూరు మున్సిపాలిటి పరిధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, పట్టణ ప్రజల సహకారంతో మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు పట్టణాన్ని అత్యంత సుందరంగ తీర్చిదిద్దుతామని మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, చైర్‌పర్సన్ మారూఫ్ ఆసియాలు అన్నారు. మంగళ వారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని మున్సిపల్ అధికారులు నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించి 13 అంశాలను ప్రవేశ పెట్టగా 12 అంశాలను ఆమోదిస్తు కౌన్సిల్ సభ్యులు తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్, చైర్‌పర్సన్‌లు మాట్లాడుతూ పట్టణంలో ప్రధానంగా డంపుయార్డు సమస్య ఉందని, డంపుయార్డు సమస్యను పరిష్క రించేందుకు తగు చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. విద్యుత్ స్తంభాలు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పట్టణంలో



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్ రమేష్‌బాబు

పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకుంటా మని అన్నారు. డ్రైనేజి వ్యవస్థను బాగు చేయడంతో పాటు అవసరమైన చోట డ్రైనేజిలను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు పడకుండా చూస్తామన్నారు. పట్టణ ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులను కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే పట్టణ అభివృద్ధిలో భాగంగా ఇది వరకే ప్రధాన రహదారి వెంట మరమ్మత్తులకు గురైన బట్టప్లై విద్యుత్ దీపాలను పునరుద్ధరించడంతో పాటు అందంగా ఆకర్షణీయంగా ఉండేందుకు విద్యుత్ స్తంభాలన విద్యుత్ దీపాలతో అలంకరించడంతో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్, ఆర్ఐ నాగబ్రహ్మం, వైస్‌చైర్మన్ రాజగోపాల్, వార్డు కౌన్సిలర్లు పాణ్యం పార్వతి, లక్ష్మమ్మ, కైరున్‌బి, గౌస్‌లాజం, యూనిస్, విజయ్‌కమార్, రంగస్వామి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సంతోషంగా దీపావళి జరుపుకోవాలి



మాట్లాడుతున్న కాటసాని శివనరసింహారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రజలంతా దీపావళిని సంతోషంగా జరుపుకోవాలని పాణ్యం వైసీపీ యువ నాయకులు కాటసాని శివనరసింహారెడ్డి అన్నారు. నగరంలోని ఎస్టీబీసీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన లౌక్య క్రాకర్స్ షాపును మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం షాపులో క్రాకర్స్‌ను కొనుగోలు చేశారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.


# ఒంగోలు జాతి పశువుల వేలాల ద్వారా రూ.8.77లక్షల ఆదాయం




**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది ఎంసీ ఫారంలోని వెంకటేశ్వర పశు పరిశోధన స్థానంలో నిర్వహించిన ఒంగోలు జాతి పశువుల వేలాల ద్వారా రూ. 8.77లక్షల ఆదాయం లభించినట్లు యూనిట్ హెడ్ ఎంవీ. ధర్మారావు తెలిపారు. మంగళవారం ప్రొఫెసర్ డాక్టర్ ముత్తారావు, ఎల్ఆర్ఎస్ లాం ఫాం గుంటూరు అసిస్టెంటు ప్రొఫెసర్లు డాక్టర్ శేషుబాబు, డాక్టర్ సాయి క్రిష్ణ, డాక్టర్ శివజ్యోతిలు పాల్గొని 52 ఒంగోలు జాతి పశువులకు వేలం నిర్వహించారు. పలు జిల్లాల నుంచి ఆసక్తిగా పాల్గొన్న రైతులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపారు. 132 ఆవులు, 18 కొయ్య దూడలు, 21 కోడె దూడలకు గాను బహిరంగ వేలం నిర్వహించారు. అత్యధికంగా 1159 నెంబరు గల ఆవు రూ. 52వేల అత్యధిక ధర పలికింది.

# విశ్వం అంతా సైన్స్‌తో ముడిపడింది

- ★ మూడనమ్మకాలు నమ్మకండి
- ★ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు



విదార్థులకు ప్రసంశా పత్రాలు అందిస్తున్న దృష్యం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** విశ్వం అంతా సైన్స్‌తో ముడిపడి ముందుకు నడుస్తుంది కావున అందుకు మానవాళి మూడనమ్మకాలు విడనాడాలని జనవిజ్ఞాన వేదిక అద్యక్షులు బిజి మాదన్న సూచించారు. ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప నగర్‌లోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం చకుముఖి ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా జనవిజ్ఞాన వేదిక ఆద్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రసంశా పత్రం, సీల్డును ప్రదానోపాద్యాయురాలు శకుంతల చేతులమీదుగా అందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు 8వ తరగతి టిఎం విష్ణు, తొమ్మిదవ తరగతి నుండి పవన్ కుమార్, పదవ తరగతి నుండి శ్రీశాంత్‌లు ఉన్నారు వారికి సందర్భంగా అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్టాడుతూ మానవ జీవితానికే కాకుండా జీవరాసులన్నింటికి ఎంతగానో ముడిపడి ఉన్న సైన్స్ పట్ల అశ్రద్ధచూపకుండా నిజ జీవితంలో సాంకేతికంగా ముందుకు పొవాలన్నారు. శాస్త్రీయంగా మనకు జరిగే పరినామాలను గమనించుకోవడం ప్రస్తుత పరిస్థితుల్లో చాలా అవసనం అని తెలుసుకోవడమే కాక ఇతరులకు కూడా అవగాహన అందించాలన్నారు. ఇది మనందరి బాద్యతగా తీసుకోవాలని తద్వారనే మూడనమ్మకాలకు బలి కాకుండా సమాజాన్ని కాపాడుకునే వారం అవతాం అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాద్యాయులు పిఎస్ ఖాదర్‌బాసా, ఉపాద్యాయులు పంపణ్ణగౌడు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయసూర్య

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేధిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్య అతిధిగా హాజరై ప్రజల నుండి వినతులను స్వీకరించారు. శివపురం వద్దగల పెద్దవాగు వద్ద వంతెన నిర్మాణం చేపట్టాలని ఎత్తిపోతల పథకం ద్వారా మెట్ట భూములకు సాగునీరు అందించాలని సీపీఎం పార్టీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. రె వెన్యూ ఇతర విభాగాలకు సంబంధించి మొత్తం 51 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ రహదారుల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేశామన్నారు. సిద్ధేశ్వరం గ్రామానికి కూడా రహదారి పనులకు నిధులు మంజూరు కేటాయించడం జరిగిందన్నారు.. గ్రామాలలో నెలకొన్న ప్రతి సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయ మన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నెరవేర్చు తుందన్నారు. అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికపుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో తహశీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరి, మండల విద్యాధికారి బ్రహ్మం నాయక్, మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇంచార్జి లింగస్వామి గౌడ్, టీడీపీ నాయకులు నాగేశ్వర యాదవ్, బుచ్చిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి బి.సి చొరవతో

# వాటర్‌ప్లాంట్ పునః ప్రారంభం

**బనగానపల్లె, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రోడ్ల భవనాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి ప్రత్యేక చొరవతో బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్ట సమీపంలో గల మినరల్ వాటర్ ప్లాంట్ పునఃప్రారంభమైంది. బనగానపల్లె పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించాలన్న సంకల్పంతో గతంలో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ప్లాంట్‌ను నిర్మించడం జరిగింది. అయితే గత పాలకుల కక్షపూరితంగా వ్యవహరించడంతో ఇది నిరుపయోగంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ వాటర్‌ప్లాంట్‌కు అవసరమైన మరమ్మత్తులు



వాటర్‌ప్లాంట్‌ను పరిశీలిస్తున్న మంత్రి బి.సి

చేసి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని మంత్రి హామి ఇచ్చారు.

# రహదారుల కుదింపు బడా బాబుల మేలు కోసమేనా...

- – పేదలకు ఒక న్యాయం... ఇతరులకు ఒక న్యాయమా
- – కలెక్టర్, కమిషనర్, అధికారులు ఏమి చేస్తున్నారు
- – 80....60...30 కుదింపుపై గరంగరం
- – మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి కౌన్సిల్‌పై ఆగ్రహం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీ లలితానగర్‌లో మాస్టర్ ప్లాన్‌లో భాగంగా 80 అడుగుల రోడ్డును 60 అడుగులకు మరలా 30 అడుగుల రోడ్డుకు కుదిస్తూ కౌన్సిల్‌లో కౌన్సిలర్లు ఆమోదం తెలుపడంపై మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి తీవ్రంగా ఖండించారు. మంగళవారం తన కార్యాల యంలో జరిగిన మీడియా సమావేశంలో భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నంద్యాల మున్సిపల్ కౌన్సిల్‌లో లలితానగర్‌లో ప్రభుత్వ స్థలం కుదింపుపై కౌన్సిల్ సభ్యులు, అధికారులపై తీవ్రస్థాయి లో మండిపడ్డారు. ప్రైవేటు వ్యక్తులకు మున్సిపల్ స్థలం కుదించడం పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్‌లో వైసీపీ సభ్యులు అధికంగా ఉండడంతో ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు కుదిం చడం ప్రపంచంలోని వింతల్లో కౌన్సిల్ ఆమోదం ఒక వింత అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 80 అడుగుల రోడ్డు ఉన్న సమయంలో నిర్మాణాలు చేపట్టే సమయంలో అభ్యంతరం చెప్పడం తో అప్పట్లో నిలిపివేసిన విషయాన్ని గుర్తు చేశారు. మాస్టర్ ప్లాన్‌లో ఉన్న 80అడుగుల రోడ్డును 60అడుగుల నుంచి ఇప్పుడు 30 అడుగులకు కుదించడం దారుణమన్నారు. గతంలో ప్రజల ఇబ్బం దులు దృష్టిలో పెట్టుకుని రోడ్డు వెడల్పు చేసే సమయంలో బాధితుల కు నష్టపరిహారం చెల్లించి రోడ్డు వెడల్పు చేశామన్నారు. ప్రస్తుతం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

ఫుత్‌పాత్‌పై వ్యాపారాలు చేసుకునే వారికి ఒక న్యాయం, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్న బడా బాబులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తుంటే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, అధికారులు ఏమి చేస్తున్నారన్నారు. ఈస్థలం కుదించడంలో డబ్బులు చేతులు మారా యో, ఎందుకు కౌన్సిల్‌లో ఆమ ఓదం చేశారో విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆ స్థలం 30అడుగుల ఉందో ఇంకా తక్కువ ఉందో పరిశీలిస్తానని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో 30 అడుగులకు తక్కువ ఉన్న ప్రాంతాల్లో అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టే అధికారులు ఈ కుదింపు ఎలా సాధ్యమని ప్రశ్నిం చారు. ఎక్కడైనా కింది నుంచి పైకి వెళతారని విచిత్రంగా పై నుంచి కిందకు దిగి కౌన్సిల్ ఆమోదం చేస్తున్నా కౌన్సిల్ సభ్యులు ఎందుకు ప్రశ్నించకపోయారో అర్థం అవుతోందన్నారు. ఆక్రమణలను తొలగించడానికి కమిషనర్ జేసీబీలు ఎలా తీసుకుని వెళతారు అని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు ఎంత దూరం అయినా వెళతానని పేర్కొన్నారు. టీడీపీ ఫ్లోర్ లీడర్ మహబూబ్‌వలి మాట్లాడుతూ 30అడుగులు కూడా లేదని నిర్మాణాలు చేపడుతున్నా మున్సిపల్ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. స్థలంలో సూత్రదారులు, పాత్రదారులు అన్ని విషయాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. ఈసమావేశంలో మాజీ కౌన్సిలర్ మంచాల విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

## – పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. మంగళవారం కల్లూరు మండల పరిధిలోని పెద్దటేకూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే సమస్యలను అర్జీలను స్వీకరించాలన్నారు. సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.నవ్య, తహసీల్దార్ ఆంజనేయులు, సర్వేయర్ శ్రీనివాసులు రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డి.రామాంజనేయులు, ఎంపీటీసీ మునిస్వామి, గ్రామ సర్పంచ్‌పద్మావతమ్మ, మాజీ ఎంపీటీసీ యాగంటయ్య, గ్రామ నాయకులు సాయితరుణ్‌రెడ్డి, వెంకటప్పనాయుడు, దొడ్డిపాడు బాష, సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలం చెక్ డ్యామ్ వద్ద కొండ చిలువ కలకలం



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలంలోని చెక్ డ్యామ్ వద్ద 7 అడుగులు కొండచిలువ కలకలం రేపింది. కొండచిలువను చూసిన భక్తులు స్థానికులు భయాందోళనకు గురయ్యారు.చెక్ డ్యామ్ సమీపంలోనే నివాసాలు ఉండటంతో కొండచిలువ ఒక్కసారిగా ప్రత్యక్షమవడంతో స్థానికులు కొండచిలువను చూసి ఉలిక్కిపడ్డారు.చుట్టుప్రక్కల నివాసులు కొండచిలువను గమనించిన స్థానికులకు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. కొండచిలువను చూసేందుకు చుట్టుప్రక్కల వాళ్ళు గుంపులుగా వచ్చారు.అటవీశాఖ స్నేక్ క్యాచర్ శంకర్ సమాచారం ఇచ్చారు. కొండచిలువ ఉండే ప్రదేశానికి చేరుకున్న స్నేక్ క్యాచర్ చాకచక్యంగా కొండచిలువని పట్టుకుని దగ్గరలోని అడవి ప్రాంతంలో వదిలిపెట్టాడు.దీనితో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# పదోన్నతి పొందిన సచివాలయ అధికారి శివప్రసాద్



ఏఈఈ ఓ గా పదోన్నతి పొందిన శివప్రసాద్ ను సన్మానిస్తున్న సచివాలయ అధికారులు

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు పట్టణంలో సచివాలయం 2 లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బి.ఎన్. శివప్రసాద్ కు ఏ ఈ ఓ గా పదోన్నతి పొందిన సందర్భంగా సహచర సచివాలయ సిబ్బంది వారికి పూలమాల వేసి శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగస్తులకు పదోన్నతులు విధులలో ఒక భాగం అని వారు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు కోరారు.కార్యక్రమంలో సచివాలయ సంఘం నాయకులు రాజు,ఉలెప్ప,నాయక్,నిఖిల్ మోడీ, దేవేంద్ర,ఏ ఎన్ ఎం డిజిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

## చైతన్య పాఠశాలల ఏజీఎం సురేష్

## నాసా ప్రవేశానికి శ్రీ చైతన్య విద్యార్థులు ఎంపిక




**కల్లూరు మేజర్ న్యూస్ :** పాఠశాల దశ నుంచి విద్యార్థులు కష్టపడి చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని చైతన్య పాఠశాలల ఏజీఎం సురేష్ అన్నారు. కర్నూల్ నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న 35 మంది విద్యార్థులు నాసా ప్రవేశానికి ఎంపికయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ సుహాసిని ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి చైతన్య పాఠశాలల ఏజీఎం సురేష్, ప్రభుత్వ హాస్పిటల్ పిల్లల వైద్యులు డాక్టర్ నరేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అంతరిక్ష పరిశోధన రంగంలో విజ్ఞాన అభివృద్ధి సాధించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడుతాయని నాసా ప్రవేశానికి చైతన్య విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందని ఎంపికైన విద్యార్థులకు టీ షర్టు బ్యాడ్జీలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ రామాంజనేయులు కోఆర్డినేటర్ నాగేశ్వరరావు డీన్ హుస్సేన్ నాసా ఇంచార్జ్ స్వాతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కర్నూల్ రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పోలీసులు మండల పరిధిలోని గ్రామాలలోని టిడిపి నాయకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి సీఐ పండ్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ భద్రత దేశ రక్షణలో ఎందరో పోలీసులు ప్రాణ త్యాగాలు చేశారని వారిని స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల వారోత్సవాలు జరుపుకుంటున్నామని ఈ వారోత్సవాలు ఈ నెల 31వ తేదీ వరకు కొనసాగుతున్నాయని అన్నారు.రక్తదాన శిబిరంలో వందమంది రక్తదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉలిందకొండ ఎస్సై ధనుంజయ, నాగలాపురం ఎస్సై ఆశాలత, లోకల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉలిందకొండ నాగలాపురం పోలీస్ సిబ్బంది గ్రామాలలోని యువత పాల్గొన్నారు.

# నాణ్యమైన పొగాకు ఉత్పత్తి చేయండి

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** రైతులు నాణ్యమైన పొగాకును ఉత్పత్తి చేయాలని ఐటిసి కంపెనీ మేనేజర్లు గౌతమ్, ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పూడిచెర్ల గ్రామంలోపొగాకు పంటలను ఐటీసీ కంపెనీ ప్రతినిధులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు పంటకు పట్టే చీడపురుగులను గుర్తించి నివారణకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు అదేవిధంగా గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం పొగాకును రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారని పంట దిగుబడి నాణ్యతతో ఎక్కువగా వచ్చేలా చూసుకోవాలని గత సంవత్సరంలో రైతుల దగ్గర తడిగా ఉన్న పొగాకును కొనుగోలు చేయడం వలన కంపెనీకి కొద్దిగా నష్టం వాటిల్లిందని ఈ సంవత్సరం రైతులు పంటను తడి లేకుండా చూసుకొని అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.





పోటీలకు ఎంపికైన విద్యార్థులు

## రాష్ట్రస్థాయి ఖో–ఖో పోటీలకు

# విద్యార్థులు ఎంపిక

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖో–ఖో పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు చందునాయక్ తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 22వతేదీ కర్నూలులో జరిగిన స్కూల్ గేమ్స్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అండర్–14 విభాగంలో రంజిత్, సమీరా, అండర్–17విభాగంలో అరుణ్‌కుమార్‌లు ఎంపికైనట్లు తెలిపారు. నవంబర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వారు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాబురావు, ఉపాధ్యాయులు ధాస్యనాయక్, రాజామోహన్, సుధాకర్‌గౌడ్, శ్రీను, నారాయణ, రజాక్, భాస్కర్, చాంద్‌బాష పాల్గొన్నారు.

# వెలుగోడు మండల ఎఇఒగా అంజిత్‌కుమార్‌రెడ్డి



ఎఇఒను సత్కరిస్తున్న దృశ్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** వెలుగోడు మండల ఎఇఒగా అంజిత్‌కుమార్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కమిషనర్ ఉత్తర్వుల మేరకు గ్రామ వ్యవసాయ సహాయకులకు వ్యవసాయ విస్తరణ అధికారిగా పదోన్నతిని ఇచ్చారు. మండలంలోని అబ్దుల్లాపురం గ్రామ వ్యవసాయ సహాయకులు అంజిత్‌కుమార్‌రెడ్డిని పదోన్నతిపై ఈయనను పదోన్నతిపై మోత్కూరు హెడ్ క్వార్టర్ వెలుగోడు మండలానికి కేటాయిస్తూ ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మీ ఉత్తర్వుల మేరకు వ్యవసాయ విస్తరణ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈయనకు మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్, ఆత్మకూరు వ్యవసాయ సహాసంచాలకులు బి. ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్‌లు సత్కరించారు.

# గ్రామసభల ద్వారా భూ సమస్యలు పరిష్కారం

## బండి ఆత్మకూరు తహశీల్దారు ధోని ఆల్ఫ్రెడ్

**బండి ఆత్మకూరు రూరల్ మేజర్ న్యూస్ :** రెవెన్యూ గ్రామసభల ద్వారా రైతుల భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని బండి ఆత్మకూరు తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ తెలిపారు. రీ సర్వేతో భూమి తప్పుల నమోదును పరిష్కరించేలా మంగళవారం పరమటూరు గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ గతంలో జరిగిన రీ సర్వే ద్వారా ఆన్లైన్ నందు తప్పుగా నమోదు కాబడిన,భూ యజమాని కి సంబంధించిన పేర్లు సవరింపుతోపాటు ఎల్ పియమ్ నంబర్లు తేడా వంటి సమస్యల పరిష్కారం పై ప్రజల నుండి వినతులు సేకరించి పరిష్కరిస్తామన్నారు. తమ వద్ద ఉన్న ఆధారాలతో ఆన్లైన్ నమోదు, విస్తీర్ణం తేడా సర్వే నెంబర్ల సమస్యలు పరిష్కారం గ్రామసభల ద్వారా చేస్తున్నామన్నారు. పరమటూరు గ్రామంలో జరిగిన రెవెన్యూ గ్రామసభ ద్వారా 49 వినతులు రైతుల నుండి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేశాఖ డి ఐ రవీంద్ర పాల్, మండల సర్వేయర్ షాహిన్ పర్వీన్, వీఆర్వోలు మద్దిలేటి, ఆదిశేషయ్య గ్రామ సర్వేయర్లు,టిడిపి నాయకులు సాయి బాబా రెడ్డి,మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్ ఆల్ఫ్రెడ్,సర్వే అధికారులు

# 2న ఉచిత వైద్య శిబిరం

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** వచ్చే నెల 2వతేదీన అంబికా శిశు కేంద్రంలో మానసిక వికలాంగులకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి మంగళవారం తెలిపారు. మానసిక వికలాంగులకు, మూగ, చెవిటి, కంటి పరీక్షలు నిర్వహించి వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మానసిక వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సివిల్ జడ్జిని కలిసిన కమిషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి.లీలావెంకటశేషాద్రి నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం జిల్లా కోర్టులో సివిల్ జడ్జిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చిన కమిషనర్, అనంతరం లోక్‌అదాలత్‌లో ఉన్న నగర పాలక కేసులపై చర్చించారు.



పూలబొకే అందజేస్తున్న దృశ్యం

# ఘనంగా ప్రతిష్ఠ మహోత్సవాలు


కలశపూజ నిర్వహిస్తున్న వేదపండితులు

**చాగలమర్రి,మేజర్‌న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని కోటగడ్డ వీధిలో వెలసిన అత్యంత మహిమానిత్వమైన సత్యమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు రెండో రోజు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీనివాస శర్మ బృంధం ఆధ్వర్యంలో వేద మంత్రోఛ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో ప్రధాన కలశ స్థాపన,నవగ్రహ పూజ,రక్షాబంధనం,కలశారాధన, జలాధివాసం, గణపతి హెూమం,రుద్ర,దుర్గా,నవగ్రహ హెూమాలు చేసారు. అనంతరం భక్తులకు మహా మంగళహారతి ఇచ్చి,తీర్థప్రసాదాలను అందజేసారు.

# సస్యరక్షణతో అధిక దిగుబడులు


పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** సస్యరక్షణ చర్యలు చేబడితే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ తెలిపారు. మంగళవారం మండలంలోని మండలంలోని డి.కొత్త పల్లె, కొలుములపేట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి మాట్లా డుతూ పొగాకు, మినుము, ఉల్లి పంటలను పరిశీలించి తీసుకోవలసిన సస్య రక్షణ చర్యల గురించి వివరించడం జరిగిందన్నారు .గత వర్షాలకు ఉల్లి పంటలో తెగుళ్ళ బెడద ఎక్కువగా ఉన్న కారణం చేత రైతులు పురుగు మందులు పైన మాత్రమే ఆధారపడకుండా ట్రైకోడర్మ విరిడి మరియు సుడోమొనస్ కలిపి పిచికారి చేసుకోవడం వలన తెగుళ్ళ నివారణ చేసుకోవచ్చును అని తెలిపారు. మినిములో రసం పీల్చే పురుగులు ప్రస్తుత వాతావరణంలో అధికంగా ఆశించే అవకాశం ఉన్నందున పసుపు రంగు జిగురు అట్టలు ఎకరాకు 15-20 పెట్టికోవాలని తెలిపారు. పురుగు ఉధృతి ని బట్టి ఇమిడాక్లోప్రిడ్ లేదా తైయక్లోప్రిడ్ మందును పిచికారి చేసుకోవాలని తెలియజేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సిబ్బందిమరియురైతులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



**పాములపాడు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రుద్రవరం తుమ్మలూరు గ్రామ సచివాల యాలను మంగళవారం ఎంపీడీవో చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ .. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని సచివా లయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఏవో పనిశ్వర్ రెడ్డి ఉన్నారు.

# సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థినీల ప్రతిభ


విద్యార్థినీలను, గైడ్ టీచర్లను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినీలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులం, డోన్ కళాశాల నందు నిర్వహించిన జోనల్ లెవల్ సైన్స్‌ఫెయిర్‌లో వెల్దుర్తి గురుకులంకు చెందిన విద్యార్థినీలు ప్రతిభను చాటినట్లు గురుకులం ప్రిన్సిపల్ లక్ష్మిప్రసూన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థినీలను, శిక్షణ ఇచ్చిన టీచర్లను ప్రిన్సిపాల్ లక్ష్మిప్రసూన అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గణితం విభాగం నందు సీనియర్స్ గణితపార్కు అనే ఎగ్జిబిట్‌ను ప్రదర్శించి, ద్వితీయ స్థానం సాధించారని, విజ్ఞానశాస్త్ర విభాగం నందు వెహికల్ ప్రొటక్షన్ కవర్ అను ఎగ్జిబిట్‌ను ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాలు అయిన కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుండి వచ్చిన 73 ఎగ్జిబిట్‌ల నుండి మూడు విభాగాలలో వెల్దుర్తి గురుకులం విద్యార్థులు విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థినీలను, గైడ్ టీచర్లను అభినందించిన వారిలో డిసిఓ డాక్టర్ ఐ.శ్రీదేవిలు ఉన్నారు.

## క్రిష్ణగిరి మండల యూటిఎఫ్ అధ్యక్ష,కార్యదర్శుల ఎన్నిక




**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** క్రిష్ణగిరి మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులుగా నాగరాజు, ప్రదాన కార్యదర్శిగా ఎన్.దుర్గా ప్రసాదులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి హేమంత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన యూటిఎఫ్ మండల కమిటీని ఎన్నికల అధికారి నిర్వహించారు. అలాగే మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష ,కార్యదర్శులు మాట్లాడుతూ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కె.సురేష్‌కుమార్, లక్ష్మీదేవి,దుర్గాప్రసాద్,రాజ్‌కుమార్,హసీనాబేగం,సురేష్,కె.తాయప్పరాములు,శివ ప్రసాద్‌రెడ్డి, అయ్యన్న,మురారి ఇంకా పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం..మంత్రి బీసీ హామీ

**బనగానపల్లె,మేజర్‌న్యూస్ :** బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మంగళవారం ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం తమ వినతులను బాధితులు వచ్చారు. ఈ సందర్భంగా ప్రజా వేదికకు వచ్చిన బాధితుల వినతులను పరిశీలించి ప్రజల వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని బాధితులకు హామీ ఇచ్చారు. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. మిగిలిన సమస్యలపై చర్చించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని మంత్రి తెలిపారు. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమానికి పెద్దఎత్తున మహిళలు, వృద్ధులు, యువకులు, వికలాంగులు తరలిరాగా.. వారి సమస్యలపై మంత్రి సానుకూలంగా



స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. అర్జీల స్వీకరణ కార్యక్రమానికి నంద్యాల జిల్లా వ్యాప్తంగా వచ్చిన పలువురు కార్యకర్తలు, నాయకులు ఈ సందర్భంగా మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# ప్రభుత్వం ద్వారానే పత్తి కొనుగోళ్లు చేయాలి


రైతుల సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ బృందం

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ద్వారానే పత్తి కొనుగోళ్లు చేయాలని ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ, ఏవో హేమలత అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దనేలటూరు గ్రామంలో పొలంపిస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వారు గ్రామ శివార్లలోని పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎవి నాగనూరు డివిజన్లో రబీసీజన్లో పప్పుశనగ పంటను రైతులు అధికంగా సాగు చేస్తారని అన్నారు. పంటను అక్టోబరు 15 నుంచి నవంబరు 15 వరకు సాగు చేసుకోవచ్చునన్నారు. ఈ పంట గింజలను 5 నుంచి 8 సెంటీమీటర్ల లోతున విత్తనం పడేటట్లు విత్తుకోవాలని వరసల మధ్య 30 సెంటీమీటర్లు ఉండాలన్నారు. ఎకరంకు 35 నుంచి 40 కిలోల విత్తనాలు విత్తుకోవాలని కోరారు. విత్తనాలకు విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. విత్తనం విత్తిన 24 గంటల లోపు ఎకరంకు 1.2 లీటర్ల పెండిమిథాలిన్ కలుపు మందును పిచికారి చేయాకుంటే కలుపును నివారించవచ్చునన్నారు. 30 రోజులు కలుపు లేకుండా చూసుకోవాలని సూచించారు. అలాగే పంటలభీమా, మినుముల మినికిట గురించి కూడా వివరించారు. పంటల భీమా కోసం రైతులు ఎకరంకు శనగకు రూ.230, వేరుశనగకు రూ.290, మిరపకు రూ.525, మొక్కజోన్నకు రూ.297 చెల్లించాలన్నారు. రైతులు, టీడీపీ నాయకులు బస రాజుస్వామి, వీరన్నగౌడ్, శేషప్పనాయుడు, శిల్పిశ్రీనివాసులు, గొల్ల రాముడు రైతులు పాల్గొన్నారు.

# రబీలో సాగు చేస్తున్న పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ తప్పనిసరి


పొలంబడి కార్యక్రమములో ఏఓ.మల్లేష్ కుమార్

**సి.బెలగల్ అగ్రికల్చర్ న్యూస్ :** సి.బెళగల్ మండల పరిధిలోని సి. బెళగల్ కంబదహాల్ గ్రామములో మంగళవారం పొలం పిలుస్తుంది నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు వ్యవసాయ శాఖ ద్వారా రబీ సీజన్లో సాగు చేస్తున్న పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం కు సంబంధించిన జీవో విడుదల చేయడం జరిగింది. అందులో వరి పంటకు ఎకరాకు రూ.630/- శనగ రూ.420/-ఎకరా జొన్న రూ.297/- వేరుశనగ రూ.450/- ఉల్లి రూ.1350/- మరియు టమోట పంటకు ఎకరాకు రూ.1500/- చెల్లించవలను. ఎవరైతే ఈ పంటలకు బ్యాంక్ ల ద్వారా లోన్ తీసుకున్నట్లయితే వారు తప్పనిసరిగా సంబంధిత బ్యాంకులో ప్రీమియం చెల్లించాలి. లోన్ తీసుకొని రైతులయితే రైతు సేవ కేంద్రం (ఆర్ ఎస్కె) లో లేదా మీ సేవ కేంద్రములలో క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలి. ఈ ప్రీమియం చెల్లించుటకు వరి పంటకు 31 డిసెంబర్'2024.అదే విధంగా మిగతా పంటలకు 15 డిసెంబర్ '2024 ను ఆఖరి తేదీగా నిర్ణయించారు. ఆ తేదీ లోపల క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలి. రబీలో సాగుచేసిన పంటలకు ఏదైనా నష్టం వాటిలినట్లయితే ఇన్స్యూరెన్స్ ద్వారా నష్టపరిహారం పొందవచ్చున్నారు. ప్రతి ఒక్క రైతుసోదరులు ప్రభుత్వము వారు ప్రవేశ పెట్టిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రైతులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రైతులకు భూసార పరీక్ష పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సి. బెలగల్ రైతు సేవ కేంద్రం ఇంచార్జీలు ఆసిఫ్ భాష, సునంద కంబదహాల్ ఇంచార్జ్ శశిదేవి, శేఖర్ , తదితర రైతు సోదరులు పాల్గొన్నారు.

## మత్తు పద్ధార్థాలపై పూర్తిస్థాయి అప్రమత్తత అవసరం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**



మత్తు పదార్థాల నివారణపై పూర్తిస్థాయిలో అప్రమత్తత అవసరమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మత్తుపదార్థాల నియంత్రణకు సంబంధించి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పద్ధారాలు వినియోగిస్తే వాటి వల్ల జీవితంగా ఏ విధంగా నాశనం అవుతుందనే వీడియోలను పాఠశాల, కళాశాల విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించాలన్నారు. మండలాల్లో అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలన్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యం చేయవద్దన్నారు. పాఠశాల, కళాశాల్లో మత్తు పదార్థాలకు సంబంధించి ఏ విధమైన సమాచారం వచ్చినా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి సూచించారు. జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ మాట్లాడుతూ గంజాయి తోటల పెంపకాన్ని జిల్లాలో అరికడుతున్నామన్నారు. వ్యవసాయధికారులు పంటల నమోదుకు వెళ్లినప్పుడు పరిశీలించాలన్నారు. మత్తు పదార్థాలు వినియోగిస్తే జీవితాలు నాశనమవుతాయన్నారు. చిన్న మొత్తంలో గంజాయి దొరికినా తప్పనిసరిగా అరెస్టు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీవో సందీప్‌కుమార్, సెబ్ డీఎస్పీ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డీటీసీ శాంతకుమారి, కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డీఈవో శామ్యూల్‌పాల్, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ రంగలక్ష్మిదేవి, ఔషధ నియంత్రణ ఏడీ రమాదేవి, ఆర్టీసీ, జీజీహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంస్య పతకం సాధించిన

## క్రీడాకారుడు హేమంత్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**
ఈ నెల 17వతేదీ నుంచి 19వతేదీ వరకు గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన 35వ దక్షిణ భారత జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారుడు ఆర్.హేమంత్ కుమార్ పాల్గొని కాంస్య పతకం సాధించారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు హేమంత్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. శిక్షణ ఇచ్చిన శిక్షకుడు కాశీరావును ప్రత్యేకంగా అభినందించారు.




# కోవెలకుంట్ల సబ్ రిజిస్టర్ మాయాజాలం

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** ఆన్లైన్ లో ఉన్న భూమలు రిజిస్ట్రేషన్ లు చేయడానికి ఒకటికి పదిసార్లు ఆలోచిస్తున్న ప్రస్తుత సబ్ రిజిస్టర్లకు విరుద్ధంగా కోవెలకుంట్ల సబ్ రిజిస్టర్ ఏకంగా నిషేధిత జాబితాలో ఉన్న బండి ఆత్మకూరు మండలానికి చెందిన నాలుగు ఎకరాల భూమిని రిజిస్టర్ చేయడం సంచలనంగా మారింది. వివరాలు ఇలా ఉన్నాయి బండి ఆత్మకూరు మండలం గాలి చెన్నయ్యపాలెం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 422/A2 లోని 4.22 ఎకరాలు భూమిని కోవెలకుంట్ల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గత నెల 23 వ తేదీన అక్రమంగా రిజిస్టర్ చేశారని బాధిత రైతులు మంగళవారం బండి ఆత్మకూరు తహసిల్దార్ కి ఫిర్యాదు చేశారు. రిజిస్ట్రేషన్ జరగడం ద్వారా ఆటో మ్యుటేషన్ ప్రక్రియ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి పేర్లు ఆన్లైన్ నందు నమోదయ్యాయి. విషయం తెలుసుకున్న బాధిత రైతు సర్వే నెంబర్ 422/A2 నంబర్ లోని 4.22 ఎకరాలు భూమి పూర్వం నుండి తన వంశపారపర్యంగా సంక్రమించిందని, తన తండ్రి సంపంగి సంజన్న పేరున ఆన్లైన్ నందు ఉన్నదని తహసిల్దార్ దృష్టికి


వివరాలు వెల్లడిస్తున్న బాధిత రైతు

తీసుకెళ్లారు. తన తండ్రి మృతి చెందారని ఆయన వారసులైన మాకు ఆ పొలంపై సర్వాధికారాలు ఉన్నాయని సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని బాధిత రైతు బండి ఆత్మకూరు తహసిల్దార్ కి కోరారు. అక్రమ ఆన్లైన్ నమోదుపై బండి ఆత్మకూరు తహసిల్దారు ధోని ఆల్ఫ్రేడ్ కి వివరణ

- నిషేధిత జాబితాలో ఉన్న భూమి మరొకరి పేరిట రిజిస్టర్
- అక్రమంగా బండి ఆత్మకూరు మండలానికి చెందిన పొలం రిజిస్టర్
- నిషేధిత జాబితా ఉన్న భూమి రిజిస్టర్
- ఆటోమ్యూటేషన్‌తో ఆన్‌లైన్‌లో నమోదైన భూమి
- బండి ఆత్మకూరు తహశీల్దార్‌కి ఫిర్యాదు చేసిన రైతు




కోరగా గతంలో సంజన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి గత ఆగస్టు నెల 23 వ తేదీన సర్వే నెంబర్ 422/A2 లోని 4-22 ఎకరాల భూమి సంజన్న కుటుంబానికి చెందినట్లు ఎండార్స్మెంట్ ఇచ్చామన్నారు. అలాగే సర్వేనెంబర్ 422/A2 ని నిషేధిత జాబితాలో ఉంచినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కావడంతో ఆటో ముటేషన్ల ద్వారా ఆన్లైన్ నందు భూమి నమోదు అయిందని రైతు ఫిర్యాదు మేరకు జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందజేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

# జీవనశైలి మార్పులతోనే బ్రెయిన్ స్ట్రోక్స్

## – కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ చల్లెపల్లె బాబురావు

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** జీవనశైలి మార్పులతోనే బ్రెయిన్ స్ట్రోక్స్ సంభవిస్తున్నాయని కర్నూలు కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ చల్లెపల్లె బాబురావు అన్నారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. బ్రెయిన్ స్ట్రోక్ అనేది సమాజంలో మరణాలకు సంబంధించి రెండవ ముఖ్యకారణమన్నారు. ప్రతి సంవత్సరం 18లక్షలమంది స్ట్రోక్ బారిన పడుతున్నారు. ప్రతి నిమిషానికి ముగ్గురు బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడుతున్నారన్నారు. స్ట్రోక్ గురించి అవగాహన కల్పించడానికి ప్రపంచ స్ట్రోక్ సంస్థ అక్టోబర్ 29వతేదీని స్ట్రోక్ దినోత్సవాన్ని జరుపుకుంటుందన్నారు. ఈ సంవత్సరం థీమ్‌ను గ్రేటర్ ద్యాన్ స్ట్రోక్ యాక్టివ్ ఛాలెంజ్‌గా ప్రకటించిందన్నారు. ఒకప్పుడు 50ఏళ్లు దాటిన వారు స్ట్రోక్‌కు గురయ్యే వారని, ఇప్పుడు 20ఏళ్ల నుంచి 35ఏళ్ల వయసున్న వారు స్ట్రోక్ బారిన పడుతున్నారన్నారు. యువత ఎక్కువగా స్ట్రోక్‌కు గురవడానికి ప్రధాన కారణం స్మోకింగ్, ఆల్కాహాల్ అన్నారు. జీవన విధానంలో మార్పులు,


చల్లెపల్లె బాబురావు

రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ ఎక్కువ, ఊబకాయం, గుండెజబ్బులు అన్నారు. కొంతమందిలో పుట్టుకతోనే జన్యుపరమైన లోపాల కారణంగా రక్తం గడ్డకట్టే గుణం ఉండి పక్షవాతం రావచ్చన్నారు. స్ట్రోక్ అనేది అత్యవసర పరిస్థితి అన్నారు. స్ట్రోక్ యొక్క రోగ నిర్ధారణ వేగంగా జరగాలన్నారు. స్ట్రోక్ వచ్చిన మొదటి నాలుగైదు గంటలు అత్యంత కీలకమన్నారు. రక్తనాళంలో అడ్డంకుల వచ్చే థ్రాంబలో లైటిక్ థెరపీ, మెకానికల్ థ్రాంబెక్టమి వంటివి ఉంటాయన్నారు. ఇలాంటి ట్రీట్‌మెంట్ వల్ల తొందరగా సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. స్ట్రోక్ తర్వాత చికిత్స తీసుకోవడం కంటే ముందే జాగ్రత్త పడటం మంచిదన్నారు. దీని కోసం అలవాట్లలో మార్పు చేసుకోవాలన్నారు. కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తగ్గించాలన్నారు. రెగ్యులర్‌గా వ్యాయమం చేయాలన్నారు. ఆల్కహాల్, దూమాపానానికి దూరంగా ఉండాలన్నారు. బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ కంట్రోల్‌లో ఉంచుకోవాలన్నారు.

# పోలీసులకు పదోన్నతులతోనే గుర్తింపు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** పోలీసులకు పదోన్నతులతోనే గుర్తింపు, ఉత్సాహం వస్తాయని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ అన్నారు. రాయలసీమ రేంజ్‌లోని అనంతపురం జిల్లాకు చెందిన నలుగురు, సత్యసాయి జిల్లాకు చెందిన 7మంది ఏఎస్ఐలు ఎస్ఐలుగా పదోన్నతులు పొందారు. పదోన్నతులు పొందిన ఎస్ఐలు మంగళవారం కర్నూలు రేంజ్ డీఐజీని మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతులు రావడం అభినందనీయమని, మిగిలిన సర్వీసును కూడా రిమార్కు లేకుండా పూర్తి చేయాలన్నారు. ఈ


పదోన్నతులు పొందిన పోలీసులతో కర్నూలు రేంజ్ డీఐజీ

కార్యక్రమంలో డీఐజీ మేనేజర్ విజయరాజు ఉన్నారు.

# పార్కు అన్యాక్రాంతంపై పరిశీలన

## – సర్వే చేసిన మున్సిపల్ శాఖ అధికారులు

## – సూర్య కథనానికి స్పందన

సూర్య ఎఫెక్ట్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** పార్కుల స్థలం అన్యాక్రాంతం అనే శీర్షికన సూర్యదినపత్రికలో వచ్చిన కథనానికి కర్నూలు మున్సిపల్ అధికారులు స్పందించారు. అన్యాక్రాంతమైన పార్కు స్థలాన్ని పరిశీలించి సర్వే నిర్వహించారు. కర్నూలు మున్సిపల్ పరిధిలోని రేణుక నగర్, రాధానగర్ కాలనీల్లో ఓపెన్ సైట్‌ను కొందరు అన్యాక్రాంతం చేస్తున్న విషయంపై కాలనీవాసులు ఆవేదనను సూర్యదినపత్రికలో మంగళవారం ప్రచురించడం


సరిహద్దు రాళ్లు పాతున్న దృశ్యం


సర్వే నిర్వహిస్తున్న అధికారులు

జరిగింది. కల్లూరు అర్బన్ పరిధిలోని రేణుకనగర్, రాధానగర్‌లలో సర్వేయర్ నెం:115, 116లో ఉన్న ఓపెన్ సైట్‌లో పార్కు నిమిత్తం స్థలాన్ని కేటాయించారు. ఈ పార్కు స్థలాన్ని కొందరు అన్యాక్రాంతం చేసి భవనాలను నిర్మిస్తున్నారన్న విషయాన్ని కాలనీవాసులు సూర్యపత్రిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. ఈ కథనంపై మున్సిపల్ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు స్పందించారు. సర్వే, టౌన్‌ప్లానింగ్ అధికారులను పరిశీలన నిమిత్తం ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది అన్యాక్రాంతమైన పార్కు స్థలాన్ని పరిశీలించి సర్వే నిర్వహించారు. ఆ స్థలంలో సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేశారు. దీనిపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# డబ్బులు ఇస్తే ఉద్యోగాలు రావు

## – పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే వస్తాయి

## – జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** డబ్బులు ఇస్తే ఉద్యోగాలు రావని, పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు వస్తాయని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. మంగళవారం నగరంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఏ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు కూడా మధ్యవర్తుల ద్వారా రావన్నారు. నిరుద్యోగ యువత దళారుల మాటాలు నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దన్నారు. ఎవరైనా వచ్చి డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇప్పిస్తామంటే అలాంటివి



మాట్లాడుతున్న జి.బిందుమాధవ్

నమ్మి మోసపోవద్దన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగాల పేరుతో మోసపోతున్న ఫిర్యాదులు ఎక్కువగా అవుతున్నా కారణంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయన్న నిజాన్ని నిరుద్యోగులు నమ్మాలన్నారు. తమ ప్రతిభను నమ్ముకుంటే వృద్ధి వస్తారన్నారు.

# మహానంది క్షేత్రంలో ఘనంగా నందీశ్వరాభిషేకం


మహానంది క్షేత్రంలో అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది పుణ్యక్షేత్రంలో ఆశ్వీయుజ బహుళ ప్రయోదశి మహా ప్రదోశం సందర్భంగా నందీశ్వరాభిషేకం ఘనంగా నిర్వహించారు. మంగళవారం వేద పండితులు రవిశంకర అవధాని వేద మంత్రాలతో ప్రధాన అర్చకులు అర్జున శర్మ, ఉప ప్రధాన అర్చకులు జనార్ధన శర్మలచే గణపతి పూజ, పుణ్యాహవాచనం నందీశ్వరునికి పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి విశేష పూజల అనంతరం ప్రత్యేక అలంకారాలతో భక్తులకు దర్శనం కల్పించారు. క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్లకు అన్ని విధాలా

# సహాయ, సహకారాలు అందిస్తాం : కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం తరపున ట్రాన్స్ జెండర్లకు అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియం


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

లో ట్రాన్స్‌జెండర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ట్రాన్స్‌జెండర్లకు అందరికీ ట్రాన్స్‌జెండర్లు కార్డులతోపాటు అర్హులైన వారందరికీ ఆరోగ్యశ్రీకార్డు, ఆధార్‌కార్డు, ఓటరు కార్డు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ జెండర్లలో నైపుణ్యత కలిగి ఉన్నవారికి సొంతంగా వ్యాపారం చేసేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి 660ట్రాన్స్‌జెండర్లకు విద్యార్హత, వారు చేస్తున్న పని వివరాలకు సంబంధించిన డేటా రిపోర్టు తయారు చేయాలని, తద్వారా జాబ్‌మేళాలు నిర్వహించని సమయంలో వారికి సమచారం ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీస ఉకోవాలన్నారు. జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లను ఎవరైనా వేధించినా, దుర్భాషలాడిన పోలీసుస్టేషన్లకు ఏ సమయంలో వచ్చి ఫిర్యాదు చేసినా న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రభాకర్‌రెడ్డి, డీఎంహెచ్‌వో భాస్కర్, విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు రయిస్‌ఫాతిమా పాల్గొన్నారు.